విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 23 మార్చి, 2024

నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థిగా బైరెడ్డి శబరి

▸ **ఖరారు చేసిన టీడీపీ అధిష్టానం**

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల తెలుగు దేశం పార్టీ ఎంపీ అభ్యర్థిగా బైరెడ్డి శబరి పేరును టీడీపీ అధిష్టానం ఖరారు చేసింది. తండ్రి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ద్వారా రాజకీయ వారసత్వం పుచ్చుకున్న శబరి ఎంఎస్‌సి ఫుడ్ టెక్నాలజీలో గోల్డ్ మెడల్ సాధించారు, ఎంబిఏ చేసి రెండు పీజీ పట్టాలు అందుకొని పట్టభద్రులుగా నిలిచారు. బైరెడ్డి శబరి పలు సేవా కార్యక్రమాలు నిర్వ హిస్తూ ప్రజలతో మమేకమయ్యారు. కర్నూలు, శ్రీశైలం, పాణ్యం, నందికొట్కూరు అసెంబ్లీ నియోజక వర్గాల్లోని చెంచు, దళిత కాలనీలలో ఉచిత మెగా వైద్య శిభిరాలు ఏర్పాటుచేసి నిరు పేదలకు మెరుగైన కార్పొరేట్‌వైద్యం అందించి, ఉచితంగా మందులు అందిస్తున్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం ఉద్యమం చేస్తూ నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షురాలుగా పనిచేసారు. ఇటీవల బీజేపీకి రాజీనామా చేసి మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో బైరెడ్డి శబరి, ఆమె తండ్రి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డిలు టీడీపీ లో చేరారు. బైరెడ్డి శబరి సేవా కార్యక్రమాలు, ఆమె రాజకీయ కుటుంబ నేపధ్యాన్ని గుర్తించి టీడీపీ అధినేత చంద్ర బాబు నంద్యాల టీడీపీ పార్లమెంట్ అభ్యర్థిగా ఎంపిక చేశారు. శబరి భర్త కూడా వైద్యుడే. డాక్టర్ శివచరణ్ రెడ్డి, నెల్లూరులో సర్జికల్, గ్యాస్ట్రో ఎంటకరాల లాజిస్ట్‌గా, యశోద ఆసుపత్రి, గచ్చిబౌలి, హైదరాబాద్‌లో పని చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే, సీనియర్ రాజకీయ నాయకులు, రాయలసీమ ఉద్యమనేత బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నుండి రాజకీయ వారసత్వం అందుకున్నారు. నందికొట్కూరు కాంగ్రెస్ పార్టీగా 1978, 1983, 1989, మూడు సార్లు ఎమెల్యేగా, ఒక సారి ఎమ్మెల్సీగా, 1983 లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి ఎమ్మెల్యేగా గెలిచి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లోనే చరిత్ర సృష్టించిన, మాజీ మంత్రిగా పనిచేసిన బైరెడ్డి శేషశయనారెడ్డి మనుమరాలే బైరెడ్డి శబరి. ఉమ్మడి ఏపీకి 1962 నుంచి 1970 వరకు అసెంబ్లీ స్పీకర్‌గా, ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన బనగానపల్లె అప్పటి ఎమ్మెల్యే బి.వి. సుబ్బా రెడ్డి కుమారుడు 1983లో అప్పటి ఎమ్మెల్యే బి.నరసింహారెడ్డి కుమార్తె బైరెడ్డి భారతి కూతురే బైరెడ్డి శబరి. తండ్రి బైరెడ్డి రాజ శేఖర్ రెడ్డి నంది కొట్కూరు అసెంబ్లీకి 1994, 1999 రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసారు. నందికొట్కూరు నియోజ కవర్గంలో ఆనాడు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి చేసిన అభివృద్ధి నేటికీ గ్రామాల్లో కనప డుతున్నాయి. రాయలసీమ యూత్ సర్వీస్ సొసైటీ, రాయలసీమ పరిరక్షణ సమితి, రాయల సీమ స్టీరింగ్ కమిటీ స్థాపించి రాయలసీమకు నీళ్లు, నిధులు, నియామకాల కోసం రాయల సీమ లోని 8 జిల్లాల్లో రాజీలేని ఉద్యమం గల్లీ నుంచి ఢిల్లీ వరకు చేసి సీమలోని కరువు, వలసలు, నిరుద్యోగ, వెనుకబాటును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి రాయల సీమ ఉద్యమ బిడ్డగా నిలిచారు. టీడీపీ జిల్లా అధ్యక్షులుగా కూడా బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పనిచేసారు.

నోటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర–అవుకు: నోటి క్యాన్సర్‌ను అరికట్టడానికి నోటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని సామాజిక ఆరోగ్య కేంద్రం దంత వైద్యులు డాక్టర్ రవికుమార్ అన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్ డాక్టర్ అభినయ్ ఆధ్వర్యంలో స్థానిక మదర్ మోడల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు వరల్డ్ హెల్త్ డే కార్యక్రమంలో భాగంగా నోటి క్యాన్సర్‌పై విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులకు, తల్లిదండ్రులకు దంత పరీక్షలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ అభినయ్, డాక్టర్ రవి కుమార్‌లు మాట్లాడుతూ నోటిని , చిగుళ్ళను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన నోటి క్యాన్సర్ను దూరం చేయవచ్చు అని అన్నారు. ప్రతి ఒక్కరు నోటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. నోటిని శుభ్రంగా ఉంచుకోవడం వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఉదయము, రాత్రి పడుకునే ముందు శుభ్రపరచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ముచ్చలపురి శ్రీనివాసులు, కోఆర్డినేటర్ చంద్రశేఖర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీమోహన్, ఉపాధ్యాయులు కొండన్న, విజయ్, మద్దిలేటి, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శంఖారావం కిట్లను పంపిణీ చేసిన ఎన్ఎండీ ఫిరోజ్

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణం 24వ వార్డు నందు శంఖారావం కిట్లను పంపిణీ చేసినట్లు నంద్యాల టిడిపి జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు. ఈ సందర్భంగా 24 వ వార్డు ఇంచార్జి సాయిరాం రాయల్ ఆధ్వర్యంలో వార్డు పర్యటనలో పాల్గొన్న నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాలలో రోజు రోజుకు సమస్యలు పెరుగుతున్నాయని, కానీ ఈ వైసీపీ ప్రభుత్వం ఏమి పట్టించుకోవడం లేదన్నారు. రోడ్లు, కాలువలు, డ్రైనేజీ, మంచినీటి సమస్యలు ఎన్నో ఉన్నాయని, వాటిని ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం విస్మరించిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నంద్యాలను నందనవనంగా తీర్చిదిద్దుతామని వారు తెలియజేశారు. గతంలో గాంధీచౌక్ నుండి నూనెపల్లి వరకు రోడ్ల వెడల్పు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి రాయల్, వేద సాయినాథ్, వడ్డే జనార్ధన్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

గ్రూప్ అడ్మిన్‌లకు కౌన్సిలింగ్ ఇచ్చిన సీఐ

విశాలాంధ్ర –బనగానపల్లె: బనగానపల్లె నియోజకవర్గనికి చెందిన టిడిపి, వైసిపి పార్టీకి చెందిన సోషల్ మీడియా అడ్మిన్ లకు జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ఆదేశాల మేరకు సీఐ సుబ్బారావు అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పలు సూచనలు చేశారు. సర్కిల్ కార్యాలయంలో సీఐ సుబ్బారావు మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ గైడ్ లైన్స్ మేరకు ఎవరైనా కులమత మరియు రాజకీయ పార్టీ పరంగా ప్రజలను రెచ్చగొట్టే భయభ్రాంతులకు లేదా అల్లర్లు సృష్టించే మాటలు గాని పోస్టులు గాని సోషల్ మీడియా, ఫేస్బుక్ ట్విట్టర్, యూట్యూబ్, టెలిగ్రామ్ , ఇన్స్టాగ్రామ్ నందు పెట్టరాదని ఒకవేళ అటువంటివి ప్రచారం చేసినట్లయితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కౌన్సిలింగ్ ఇచ్చారు. విజయ భాస్కర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోటపాడులో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని కోటపాడు గ్రామంలో రాంకో సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరానికి విచ్చేసిన 107 మంది రోగులకు వైద్య బృందం వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలపై వైద్యులు రోగులకు అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం చేకూరుతుందని, ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎలాంటి ఆరోగ్య సమస్య తలెత్తిన వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరంలో రామ్కో సిబ్బంది పాల్గొన్నారు.

విశ్వనగర్‌లో యూత్ ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : పట్టణంలోనీ విశ్వ నగర్ కాలనీలో శుక్రవారం యూత్ ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో నంద్యాల టిడిపి జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాము , పారిశ్రమలు ఏర్పాటు చేస్తామని చెప్పి ఉన్న పరిశ్రమలు కూడా ఈ రాష్ట్రనుంచి తరిమి కొట్టిందని విమర్శించారు. యువత ఉపాధి లేక అల్లాడిపోతున్నారన్నారు . అంతేకాకుండా నవరత్నాలు అని చెప్పి సరిగ్గా వాటిని కూడా అమలు చేయకుండా ప్రజలకు మొండి చేయి చూపించిందన్నారు. వీటి అన్నిటినీ ప్రజలు గమనిస్తున్నారని తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి చంద్రబాబు నాయుడు ని సీఎం చేసుకొని నంద్యాల ఎమ్మెల్యేగా ఎన్ఎండి ఫరూక్ ను గెలిపించుకుంటే రాష్ట్రంలోనే కాకుండా మన నంద్యాలలో కూడా పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లాయర్ కాజా హుస్సేన్, మద్దయ్య, చాంద్, తిమ్మయ్య, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీకి ఏజెంట్‌గా పని చేస్తున్న ఎస్సైను సస్పెండ్ చేయాలి - సీపీఐ జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర - డోన్ : అధికార పార్టీకి ఏజెంట్‌గా పనిచేస్తున్న క్రిష్ణగిరి ఎస్సైను సస్పెండ్ చేయాలని నంద్యాల సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగ నాయుడు అన్నారు. శుక్రవారం ఆయన సీపీఐ కార్యా లయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా క్రిష్ణగిరి మండలం ఎస్సై చంద్ర శేఖర్ రెడ్డి అధికార పార్టీకి ఏజెంట్‌గా పనిచేస్తూ ప్రతిపక్ష పార్టీలను, కార్యకర్తలని అవమానపరుస్తూ, తప్పుడు కేసులు బనాయిస్తూన్నదని మండిపడ్డారు. అధికార పార్టీ నాయ కులు ఫిర్యాదుదారులపై దాడులు చేస్తున్న స్టేషన్ లో ఎస్ఐ ఎదురుగా సీపీఐ నాయకులపై తిడుతున్న పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికల కోడ్ సమీపించిన క్రిష్ణగిరి పోలీస్ స్టేషన్ వైసీపీ నాయకులు అడ్డగా మారిందన్నారు.వైయస్సార్సీపి నాయకుల మెప్పుకోసం ఎస్ఐ ఎర్రగుడి పంచాయతీలో ఒక నాయకుడు చెప్పినదే వేదముగా పాటిస్తూ... ఆయన మెప్పుకోసం స్టేషన్ కనుసనల్లో నడుస్తూ అమాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు.ఇతర పార్టీ కార్యకర్తలను టార్గెట్‌గా పెట్టుకుని ఎన్నికల నిబంధనలను సైతం ఉల్లంఘించి అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ సదురు వైసిపి నాయకున్ని కుర్చీలో కూర్చోబెట్టి అతని ముందరనే తన పోలీస్ జులుం చూపించిన ఘనత క్రిష్ణగిరి ఎస్సై చంద్ర శేఖర్ రెడ్డి కే దక్కిందన్నారు. క్రిష్ణగిరి మండలం సోత్రం ఎర్రగుడి గ్రామంలో చాకలి నరసింహుడు అనే వ్యక్తిపై అక్రమ కేసు బనయించడమే కాకుండా నరసింహుడుకి అండగా నిలబడిన కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి ఖలీల్ బాష, మండల సహాయ కార్యదర్శి న్యాయవాది, బొంతిరాళ్ల గ్రామ సర్పంచ్ రవి మోహన్‌లను సొత్రం ఎర్రు గుడికి చెందిన వైసీపీ నాయకుడు రాజ శేఖర్ రెడ్డి అనుచరుడు ఉమర్ బాషా ఖలీల్, రవిమోహన్ లను ఎస్సై ఎదురుగా మీరు మా స్టేషన్‌కు రాకూడదు, మా అధి కార పార్టీ పోలీస్ స్టేషన్ ఇది అని గట్టిగా కేకలు వేస్తూ హల్ చల్ చేసిన ఎస్సై ఏమి మాట్లాకుండా మౌనం పాటించ డంలో అంతర్యామేమిటి అని ప్రశ్నించారు. న్యాయం చేయా లనీ బాధితుడు తరపున స్టేషన్‌కు వెళ్లి నా నాయ కులను అధికార పార్టీ నాయకులతో తిట్టించడమే కాకుండా బాధితుడు నరసింహులును ఎస్సై కొట్టడం సరి కాదన్నారు. అధికార పార్టీపై ప్రేమ ఉంటే ఖాకీ దుస్తులు వదిలి, ఖద్దర్ దుస్తులు వేసుకోవాలని సూచించారు. కర్నూలు ఎస్పి స్పందించి చంద్రశేఖర్ రెడ్డిని సస్పెండ్ చేయాలన్నారు. పట్టణ కార్యదర్శి బి. నారాయణ, నాయకులు పృథ్వి కుమార్‌లు ఉన్నారు.

చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి : మాండ్ర

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి, గిత్త జయ సూర్య అన్నారు. శుక్రవారం మండలంలోని తరిగోపుల గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయ సూర్యతో కలిసి వారు గ్రామంలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అమలు చేయబోయే సూపర్ 6 పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నంద్యాల పార్లమెంటు టీడీపీ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సర్వ నాశనం అయిందని ఆయన ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి లేదని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేవని వారు అన్నారు. రాష్ట్రానికి నూతన పరిశ్రమలు రాలేదన్నారు. నిత్యవసర ధరలు ఆకాశం అందుతున్నాయని విద్యుత్ ఆర్టిసి చార్జీలు పెంచి సామాన్యులపై భారం మోపారని వారన్నారు. 2019 ఎన్నికలలో ఒక్క సారీ అవకాశం అని చెప్పి ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కారని వారన్నారు . ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా అభివృద్ధి, సంక్షేమపథకాలను ప్రజలకు అందించకపోగా విద్యుత్తు, ఆర్టీసీ చార్జీలను విపరీతంగా పెంచేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం జరిగిందని వారు అన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాస్తున్నారని వారు అన్నారు. ప్రజలంతా త్వరలో రాబోయే ఎన్నికలలో వైసీపీకి ఓట్ల ద్వారా తగిన బుద్ధి చెప్పాలని వారన్నారు. ప్రజలందరూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి జయసూర్యను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు తెలియజేశారు . టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధితో పాటు సంక్షేమపథకాలు ప్రతి సామాజిక వర్గానికి అందేలా చేసే బాధ్యత చంద్రబాబు నాయుడు దని ప్రజలకు తెలియజేశారు. టీడీపీ మ్యానిఫెస్టోలో మహిళలకు పెద్దపీట మహిళల అభివృద్ధి ధ్యేయంగా పరిపాలన కొనసాగిస్తారని వారు అన్నారు. ప్రజలు మేనిఫెస్టోలో పొందుపరిచిన పథకాలన్నీ గమనించి త్వరలో జరగబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని ఓటుతో ఆశీర్వదించి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకొని నందికొట్కూరు టీడీపీ అభ్యర్థి జయసూర్యను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ప్రజలను తెలియజేశారు. మాజీ సర్పంచ్ మందడి నారాయణరెడ్డి, క్లస్టర్ కోఆర్డినేటర్ గిరీశ్వర్ రెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షులు మందడి దొరబాబు రెడ్డి, నాగార్జున రెడ్డి, కోట్ల ఆదినారాయణ రెడ్డి, కాంతు, యుగంధర్ రెడ్డి ,ఎల్లమ్మ నాయుడు, పెద్ద చింతన్న, బాబురావు ,మాజీ ఎంపీపీ వీరం ప్రసాద్ రెడ్డి, టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి రథోత్సవం

విశాలాంధ్ర - నందికొట్కూరు : మండల పరిధిలోని కొణిదేల గ్రామంలో శ్రీ మత్కోణిదేల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి రథోత్సవం వేడుకలు శుక్రవారం సాయంత్రం అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఈ రథోత్సవ కార్యక్రమం గ్రామ సర్పంచి కొంగర నవీన్, ఆలయ ధర్మ కర్త కిరణ్ కుమార్, ఈఓ కార్తీక్ ఆధ్వర్యంలో వైభవంగా సాగింది. ఆలయ అర్చకులు సుబ్రమణ్యం శర్మ, విజయ భాస్కర్ స్వామి ఉత్సవ మూర్తులను మేళతాళాల మధ్య తీసుకొని వచ్చి రథంలో ఉంచి వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాలైన నందికొట్కూరు మండలం నాగటూరు, బిజినేముల,పగిద్యాల మండలం లోని నెహ్రూనగర్, ముచ్చుమర్రి, పగిద్యాల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. తిరుణాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నందికొట్కూరు అర్బన్ సీఐ ప్రకాశ్ కుమార్ ,రూరల్ సీఐ విజయ భాస్కర్ ఆధ్వర్యంలో నందికొట్కూరు ఎస్సై వెంకట రమణ, ముచ్చుమర్రి ఎస్సై జయ శేఖర్, బ్రాహ్మణ కొట్కూరు ఎస్సై నాగార్జున, మిడుతూరు ఎస్సై జగన్మోహన్, పోలీస్ సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, చిన్న మల్లారెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, నాగ తులసి రెడ్డి, ఎంపీపీ మురళీమోహన్ రెడ్డి, ఎంపీటీసీ చందమాల సురేష్, ఆలయ కమిటీ సభ్యులు చిన్న పుల్లయ్య, వేణు గోపాల్, విజయ లక్ష్మి, నాగ లక్ష్మమ్మ, రామేశ్వరమ్మ, కళావతమ్మ, రైతు సంఘం నాయకులు, కమిటీ సభ్యులు రంగ స్వామి, చేపల మహేష్,బాలన్న ,బెస్త రాజు, కొంగర అయ్యన్న, గ్రానైట్ కొంగర రాజు, గోగుల నాగ శేషులు, చేపల మహేశ్వర, పి.పుల్లయ్య, పర్వతాలు, బోయ నరసింహ, సిద్దయ్య , కొంగర దావీదు, దాసరి నాగరాజు,బండారు గోపాల్, నాగన్న, కొంగర అయ్యన్న ,మదారి గోపాల్, మల్లెపోగు చిట్టెన్న, పూజారులు నాగలక్ష్మయ్య, సతీష్ పాల్గొన్నారు.

ప్రజా పాలన టీడీపీతోనే సాధ్యం : మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కొత్తపల్లి : రౌడీ పాలనకు చరమ గీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని, అందుకు ప్రజలంతా సిద్ధంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రమైన కొత్తపల్లిలో దాదాపు 100 కుటుంబాలు టిడిపి పార్టీలో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో చేరారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఆత్మ హత్యలు పెరిగిపోయాయన్నారు. జగన్ త్వరలో లండన్ వెళ్లడం ఖాయమన్నారు. అలాగే రాష్ట్రంలో విచ్చలవిడిగా డ్రగ్స్, మద్యం అమ్మకాలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఇక నంద్యాల వైసీపీ ఎంపీ అభ్యర్థి పోచా కల్తీ విత్తనాలకు ముఠా నాయకుడన్నారు. వైసీపీ ఎంపీ ఎవరో తెలియని పరిస్థితి ఉందన్నారు. కల్తీ విత్తనాలు అమ్మి రైతులను నిలువునా ముంచి కావాల్సినంత సొమ్మును దోచుకున్నారని మండిపడ్డారు. ఎంపీ ఎవరో తెలియని వ్యక్తికి కోట్లు తీసుకుని టికెట్ ఇవ్వడం జగన్ కే చెల్లిందన్నారు. ప్రజా సమస్యలపై అవగాహన కల్గి టీడీపీ తరఫున ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరిని గెలిపించాలని కోరారు. ప్రజా పాలన టీడీపీతోనే సాధ్యమౌతుందన్నారు. అరాచక పాలనను అంతమొందించేదుకు ప్రజలంతా చైతన్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మాజీ సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి మాజీ జడ్పీటీసీ నాగేశ్వరరావు యాదవ్ ,మాజీ మండలాధ్యక్షులు వెంకటేశ్వర్లు యాదవ్ ,మాజీ సొసైటీ చైర్మన్ రామచంద్రారెడ్డి ,టిడిపి మాజీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి ,ఉప సర్పంచ్ మన్సూర్, రాష్ట్ర బిజెపి నాయకులు మల్లెల కృష్ణారెడ్డి ,మండలాధ్యక్షులు శంకర్ గౌడ్ ,మండల టిడిపి నాయకులు నాగశేషన్నయాదవ్, శివారెడ్డి, షఫీ ఉల్లా ,చిన్న పుల్లారెడ్డి, వెంకటేశ్వర్లు ,తిక్క స్వామి, తెలుగు శివన్న ,రమణయ్య ,రాజు ,భాస్కర్ రెడ్డి పలు గ్రామాల్లో ఉన్న టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తండ్రి కోసం తనయ విస్తృత ప్రచారం

విశాలాంధ్ర –బేతంచెర్ల : డోన్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి కోసం ఆయన తనయ కోట్ల చిత్ర బేతంచెర్ల పట్టణంలోని పురవీధులలో కలియు తిరుగుతూ తమ తండ్రికి ఓటేసి వగెలిపించండి అని ప్రజలను విజ్ఞప్తి చేస్తున్నది. శుక్రవారం పట్టణంలోని 13 వ వార్డు లో టీడీపీ ఎస్సి సెల్ అధ్యక్షుడు గూటం శివ ఆధ్వర్యంలో జరిగిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న కోట్ల చిత్ర ప్రజలతో మమేకమై ఆప్యాయంగా పలకరిస్తూ కోట్ల కుటుంబాన్ని ఆదరించి ఆశీర్వదించాలని విస్తృత ప్రచారం చేశారు. జగన్ అరాచక పాలన అంతమై స్వర్ణయుగ పాలన రావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, ప్రజలు విజ్ఞత తో ఓటేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బుగ్గన ప్రసన్న లక్ష్మి, బుగ్గన మాధవి, కోట్ల గిరిధర్ రెడ్డి, మండల కన్వీనర్ యల్ల నాగయ్య, టీమేశ్వర్ రెడ్డి, సుబ్బారెడ్డి, కౌన్సిలర్ అంజి, మేకల నాగరాజు, జనసేన నాయకులు చల్ల మద్దిలేటి, కంటి మధు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

విశాలాంధ్ర–ఉయ్యాలవాడ: నీటిని వృధా చేయకుండా, పొదుపుగా వాడుకోవాలని ఎంపీడీవో రఘురాం సూచించారు. ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం క్షేత్రస్థాయిలో ఉపాధి కూలీలకు నీటి వినియోగంపై అవగాహన కల్పించారు. ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలన్నారు. ఇంకుడు గుంతలు, చెరువులు, కుంటలు, బావుల్లో పూడికతీత ద్వారా భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయన్నారు. గత ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల మనకున్న రిజర్వాయర్లలో నీటి నిలువలు సమృద్ధిగా లేవన్నారు. నీరులేని భూమిని ఊహించుకోలేమని, నీటి నిల్వలకు సంరక్షించుకునేందుకు వర్షాకాలం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటడం, అడువుల సంరక్షణతో వర్షాలు విస్తారంగా కురిసి నీటి వనరులు పుష్కలంగా అందుబాటులో ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఏపీవో రవి ప్రకాష్ పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే శిల్పా

విశాలాంధ్ర - నంద్యాల : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పట్టణంలోని 14 మసీద్ లలో ఎమ్మెల్యే శిల్పా రవి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మసీదు పెద్దలతో కలసి ఎంఎల్ఎ శిల్పా రవి రెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. నంద్యాల పట్టణంలోని 14 ప్రాంతాలలోని ఉస్మాన్ ఏ గని, బషీరున్నీసా, ముజామిల్, అబ్దుల్ అజీజ్, బిస్మిల్లా, ఆదామ్ షఫీఉల్లా, హుద, అంటికోట మస్జిద్, దై హాలీమ, కుబ్ర, అక్సా, నూరాణి, ఇనముల్ హసన్, అబూబకర్ మసీద్ ల యందు ముస్లిం సోదరులతో, పెద్దలతో కలిసి ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అల్లా అందరికి మంచి చేయాలని కోరుతూ ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. అనంతరం మసీద్ పెద్దలు ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు వైసీపీకే సాధ్యం

విశాలాంధ్ర–కొలిమిగుండ్ల : రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు వైసీపీకే సాధ్యమని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వైసీపీ కార్యాలయంలో నందిపాడు గ్రామానికి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు ఎమ్మెల్యే కాటసాని సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీ నుండి టీడీపీలో చేరిన పది కుటుంబాలు 24 గంటలు గడవకముందే మళ్లీ వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ నందిపాడు గ్రామానికి చెందిన పలువురు టీడీపీని విడిచి మళ్ళీ సొంతగూటికి రావడం సంతోషం కలిగిస్తుందన్నారు. టిడిపి నాయకుల మోసపూరి మాటలను నమ్మి టీడీపీలో చేరారని తప్పు తెలుసుకుని మళ్లీ వారు వైసీపీలో చేరారన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసిపికి దక్కుతుందన్నారు. నందిపాడుకు చెందిన మస్తాన్, శ్రీనివాస్ రెడ్డి, బొజ్జ సుబ్బారెడ్డి, రమణయ్య, మద్దిలేటి, ప్రసాద్, సుబ్బ రాయుడు తదితరులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి నందిపాడు వైసీపీ నాయకులు గురివిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి ఓపన్న పాల్గొన్నారు.

టీడీపీ నుండి సొంత గూటికి చేరిన యువత

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణం 34వ వార్డు వెంకటాచలం కాలనీ నుండి మాజీ కౌన్సిలర్ జాకీర్ హుసేన్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్షంలో యువత టీడీపీ నుండి వైసీపీ సొంత గూటికి చేరడం జరిగింది. వీరందరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు. ఈనెల 28వ తేది నంద్యాల పట్టణంలో వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిర్వహించనున్న మేమంతా సిద్ధం బస్సు యాత్ర సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడుతూ నాడు వీరంతా వైసీపీలో ఉన్న యువకులు నేడు తిరిగి తమ గూటికి చేరడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో వైఎస్ జగన్ చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధికి ఆకర్షితులైన వీరంతా పార్టీ బలోపేతానికి, నంద్యాలలో ఎమ్మెల్యే శిల్పారవి చంద్రకిషోర్ రెడ్డి విజయానికి కృషిచేయాలని కోరారు. శేఖర్, నరసింహులు, చింటు, రఫీ, పక్షా, శివ, శ్రీనాథ్, వంశీ వారి మిత్రబృందం, కుటుంబ సభ్యులు పార్టీలో చేరారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

కర్నూలు పార్లమెంట్ అభ్యర్థిగా కురవ నాగరాజు

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : కర్నూలు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థిగా కురువ నాగరాజు అలియాస్ పంచ లింగాల నాగ రాజును టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు శుక్రవారం ప్రకటించారు. కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి ప్రక టనలో ఇంత వరకు అధిష్టానం ఆలస్యం చేసింది. ఈ సీటు కోసం అనేక మంది ప్రయత్నం చేశారు. సిట్టింగ్ఎంపీ సంజీ వకుమార్‌తో పాటు నాగరాజు, మరికొందరు నాయకులు ప్రయత్నాలు చేశారు. అదిష్టానం బీసీలకు సీటు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. బీసీలలో కురువ సామాజిక వర్గంకు సీటు ఇవ్వాలని నిర్ణయం తీసు కుంది. కర్నూలు మండలం పంచలింగాలకు చెందిన నాగ రాజు చంద్రబాబు నాయుడును కలసి తనకు సీటు ఇవ్వాలని కోరినట్లు తెలిసింది . కర్నూలు పార్లమెంట్‌లో సర్వేలు నిర్వహించిన అదిష్టానం చివరకు శుక్రవారం నాగరాజు పేరును ఖరారు చేస్తూ ప్రకటించింది. విషయం తెలిసిన వెంటనే నాగరాజు టీడీపీ కార్యాలయం చేరుకొని కార్యా లయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పాలతో అభి,షేకం చేసి , పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టీడీపీ జిల్లా అధ్యక్షులు బీటీ నాయుడు, సీనియర్ నాయ కులు విష్ణువర్ధనరెడ్డిని కలసి తమకు సహకరించాలని కోరారు. బీసీలకు టీడీపీలోనే తగిన ప్రాధాన్యత ఉంటుం దన్నారు. తనకు సీటు వచ్చేందుకు సహకరించిన టీడీపీ నాయకులకు, అదిష్టానంకు ఆయన కృతజ్ఞతలు తెలి యచేశారు.కర్నూలు పార్లమెంట్లలో ఇరువురు బీసీ మధ్య పోటీ ఆసక్తికరంగా మారనుంది.

చంద్రబాబు విజయంతోనే రాష్ట్రాభివృద్ధి : టీడీపీ అభ్యర్థి టీజీ భరత్

విశాలాంధ్ర – కర్నూలు : చంద్రబాబు నాయుడు విజయంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. నగరంలోని 16వ వార్డు బుధవారపేటలో టి.జి భరత్ భరోసా యాత్ర కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. ప్రజల వద్దకు వెళ్లి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ ఐదేళ్ల పాలన చూసిన ప్రజలందరూ వచ్చే ఎన్నికల్లో ఈ పార్టీకి, ఈ నాయకులకు బుద్ధి చెప్పాలన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే నగరంలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమం, అభివృద్ధి అందాలన్న ఉద్దేశంతో చంద్రబాబు నాయుడు సూపర్ 6 పథకాలు తీసుకొచ్చారన్నారు. దీంతో పాటు కర్నూలులో ఉన్న సమస్యలను దగ్గర నుండి చూసి తాను కూడా 6 గ్యారెంటీలు రూపొందించినట్లు పేర్కొన్నారు. వీటన్నింటినీ అమలుచేసి ప్రజలకు మెరుగైన పాలన అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ ప్రభుత్వంలో యువత పరిస్థితి దారుణంగా తయారైందన్నారు. ఉద్యోగాల నోటిఫికేషన్లు రాకపోవడంతో యువతీ, యువకులు నిరాశలో పడి పోవాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. చంద్రబాబు విజన్ వల్ల రాష్ట్రానికి పరిశ్రమలు తరలిరావడం ఖాయమన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడం వల్ల రాష్ట్రంలో నిరుద్యోగాన్ని అరికడతామని చెప్పారు. కర్నూల్లో తాను గెలిచి ప్రతి ఒక్కరికీ మంచి చేస్తానన్నారు. ప్రజలందరూ తప్పకుండా తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయకుమారి, మాజీ కార్పొరేటర్లు రామాంజనేయులు, అబ్బాస్, పామన్న, టిడిపి సీనియర్ నేతలు బాబ్జి, గున్నామార్క్, నాయకులు క్రాంతి, జనసేన రాయలసీమ ఎన్నికల కన్వీనర్ పవన్, కార్యకర్తలు, బూత్ ఇంఛార్జీలు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఆలూరు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తా

విశాలాంధ్ర – హెూళగుంద : ఆలూరు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానని జిల్లా బోయ వాల్మీకి రిజర్వేషన్ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎల్లార్తి అర్జున్ అన్నారు. ఎల్లార్తిలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలు యువ ఓటర్లు నడుంబించి ఎన్నికల్లో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు మద్యం, డబ్బుకు ఓటర్లు ప్రలోభం కావద్దని కోరారు. అవినీతికి పాల్పడొద్దని, జిల్లాలో పూర్తిగా వెనుకబడిన ఆలూరు నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. త్వరలో ఏ పార్టీ నుండి పోటీ చేసే విషయాన్ని వెల్లడిస్తానని అన్నారు.

టీడీపీలోకి వైసీపీ ఎంపీటీసీ సభ్యురాలు

విశాలాంధ్ర – కల్లూరు : మండల పరిధిలోని ఎ.గోకులపాడుకు చెందిన వైసీపీ ఎంపీటీసీ లక్ష్మీదేవి, ఆమె భర్త మాజీ సర్పంచి నాగరాజు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం కర్నూల్ లో నంద్యాల పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డా.బైరెడ్డి శబరి సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాల వల్లే టీడీపీలో చేరామన్నారు. డా.బైరెడ్డి శబరి మాట్లాడుతూ, రానున్నది ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని, టీడీపీ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో వుంటారని బరోసా కల్పించారు. కల్లూరు మాజీ ఎంపీపీ బాల వెంకటేశ్వర రెడ్డి, హైదర్ (సర్దార్ బాషా), నాగేశ్వర రెడ్డి, సురేష్ రెడ్డి, రమణారెడ్డి, తెలుగు శాంతన్న, చాకలి లక్ష్మన్నలు పాల్గొన్నారు.

తాగునీటి కటకట

విశాలాంధ్ర-పత్తికొండ: నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ పట్టణంలో తాగు నీటి సమస్య కటకటలాడుతోంది. కొత్తపల్లి, పందికోన రిజర్వాయర్ కింద ఉన్న హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా పత్తికొండ కు తాగునీటి సౌకర్యం కల్పించ దం జరిగింది. గత ఐదు రోజుల కిందట హంద్రీ నీవా ప్రధాన కాలువకు నీటి సరఫరా బంద్ కావడంతో పట్టణ ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హంద్రీ నీవా కాలువకు నీటి సరఫరా జరిగే సమయంలో రోజు మరుసటి రోజు నీళ్లు వచ్చేవని, వేసవి కాలం రావడంతో నీటి పారుదల శాఖ అధికారులు ప్రజలకు ఏ మాత్రం సమాచారం లేకుండానే నీటి సరఫరా నిలిపివేయడం జరిగింది. పట్టణ వాసులు గత ఐదు రోజుల నుండి తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విష యంపై పత్తికొండ మేజర్ గ్రామపంచాయతీ ఇన్చార్జి ఈవోఆర్డీ నరసింహులును వివరణ అడిగేందుకు ఫోన్ చేయగా ఎలాంటి సమాధానం ఇవ్వడం లేదు.

రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం : కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి

విశాలాంధ్ర- హెూళగుంద : రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మాజీ కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు .ఎల్లార్తి షేక్షావలి, షాషావలి స్వామి వారి దర్గాలకు సందర్శించి పూల చాదర్లు, పూల హారాలు, గల్ఫను సమర్పించి ప్రత్యేక ఫాతిహాలు చదివించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పాలన వల్ల ప్రజలు విసిగిపోయారని ఆరోపించారు .జగన్ వల్ల రాష్ట్ర అభివృద్ధి ఉంటూ ఎన్నికల్లో టిడిపి అత్యధిక స్థానాలను గెలుచుకొని మరోసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అధికారం స్వీకరిస్తారని స్పష్టం చేశారు. డోన్ లో తాను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందుతానని టీడీపీకి ప్రజలు ఎన్నికల్లో బ్రహ్మరథం పడుతున్నారని ఇంతకన్నా నిదర్శనం ఇంకేం కావాలన్నారు. ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కోట్ల సుజా తమ్మకు టీడీపీ టికెట్ కచ్చితంగా లభిస్తుందన్నారు. స్వామివారి దర్గాను తన తండ్రి మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయ భాస్కర్ రెడ్డి తమ కుటుంబ సభ్యులు ఎన్నో ఏళ్ల నుండి దర్శించుకుని పూజలు చేస్తున్నా మన్నారు. ముఖ్యమంత్రిగా బాబు రావాలని, రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడి పంటలు కలకలలాడాలంటూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటూ ప్రార్థించానన్నారు. స్వామి వారి ఆశీస్సు లు తమకు ఎల్లవేళలా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా కేంద్ర రైల్వే శాఖ మాజీ మంత్రి కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి కి శాలువా పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి వెంట కోడుమూరు మాజీ సర్పంచ్ సి.బీ .లత, టీడీపీ నాయకులు బసప్ప, చిదానంద, తదితరులు పాల్గొ న్నారు. ముజావర్లు స్వామివారి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. సీఈఓ కార్యాలయంలో కోట్లజయసూర్యప్రకాష్ రెడ్డికి సన్మానించారు.

మా అన్నయ్య మార్చి 25న ప్రారంభం

విశాలాంధ్ర – కర్నూలు : ఆసక్తికరమైన మలుపులు, ఆకట్టుకునే కథలతో సాగే సీరియల్స్ను అందిస్తున్న జీ తెలుగు మరో సరికొత్త సీరియల్‌ను తన అభిమాన వీక్షకులకు అందించేందుకు సిద్ధమైంది. అన్నాచెల్లెళ్ల అనుబంధం, కుటుంబ నేపథ్యంలో సాగే ఆసక్తికరమైన కథ, కథనంతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ మా అన్నయ్య', ఈ సీరియల్లో అన్నాచెల్లెళ్ల మధ్యనున్న అనుబంధం, ప్రేమ, బాధ్యతలు, అనురాగాలను కొత్తకోణంలో చూపించనున్నారు. అనూహ్యమైన కథతో రానున్న మా అన్నయ్య' మార్చి 25న సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు సాయంత్రం 6:30 గంటలకు, మీ జీ తెలుగులో ప్రారంభం కానున్నది.

ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా పోలీసు కవాతు

విశాలాంధ్ర -గోనెగండ్ల: మండ లంలో హెచ్ కైరవాడి, కుర్నూర్ లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్ని కలు ప్రశాంతంగా నిర్వహించేలా జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్, ఆదేశాలు మేరకు, ఎమ్మిగనూరు డిఎస్పీ సీతారామయ్య ఆధ్వర్యంలో రాబోయే ఎన్నికల్లో అవాంచనీయ సంఘటనలు జరగకుండా సెంట్రల్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించారు. గోనెగండ్లకు రెండు కంపెనీల శశస్త్ర సీమాబల్‌కు చెందిన కేంద్ర సాయుధ బలగాలు శుక్రవారం కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ సీతారామయ్య మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. సీఐ రామకృష్ణయ్య, ఏఎస్ఐలు, తిమ్మారెడ్డి, వెంకటకృష్ణయ్య, పోలీసు సిబ్బంది పాల్గొంది.

సీ విజిల్ ఫిర్యాదులను వంద నిమిషాల్లో పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్



విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : సి విజిల్ ఫిర్యాదులను వంద నిమిషాల్లో పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులనుఆదేశించారు. శుక్రవారం ఉదయం ఎన్నికల అంశాలపై ఆర్వో లు, మునిసిపల్ కమిషనర్ లు,తహశీల్దార్లు, ఎంపిడిఓలతో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సి విజిల్ ఫిర్యాదులను నిర్దేశిత సమయంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు..క్షేత్ర స్థాయిలో కొంతమంది అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు కలెక్టర్ దృష్టికి రావడంతో ఫిర్యాదుల పరిష్కారంలో బాధ్యతారహిత్యంగా ప్రవర్తిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు..కోడ్ ఉల్లంఘన కు సంబంధించి పత్రికల్లో వచ్చిన వార్తలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్వో లను ఆదేశించారు. సువిధ యాప్ పనిచేయని పక్షంలో నోడల్ అధికారుల నుండి ఫిజికల్ గా దరఖాస్తుకు తీసుకుని రిటర్నింగ్ అధికారులు అనుమతులు ఇచ్చే సమయంలో ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారం, దరఖాస్తుల డిస్పోజల్, ఎమ్ సి సి ఉల్లంఘనల కేసులు తదితర అంశాలపై సంబంధిత రిటర్నింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. టెలికాన్ఫరెన్స్ లో పాణ్యం రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, కర్నూలు రిటర్నింగ్ అధికారి, కర్నూలు నగర పాలక సంస్థ మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, కోడుమూరు రిటర్నింగ్ అధికారి, కర్నూలు ఆర్డీఓ శేషి రెడ్డి, పత్తికొండ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ రామలక్ష్మి, మంత్రాలయం రిటర్నింగ్ అధికారి మురళి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ కలలుగన్న స్వరాజ్యం యువతతోనే సాధ్యం

విశాలాంధ్ర- కల్లూరు: అంబేద్కర్ కలలుగన్న స్వరాజ్యం యువతతోనే సాధ్యం అవుతుందని సామాజిక ఉద్యమ కారుడు కత్తి పద్మారావు అన్నారు. ఈ మేరకు గుంటూరు జిల్లాలోని పొన్నూరు గ్రామంలో కుల నిర్మూలన మూడవ భాగం పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని ప్రజా చైతన్య పార్టీ అధ్యక్షులు చెట్ల మల్లాపురం గ్రామానికి చెందిన పి.క్రాంతి కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న కత్తి పద్మారావు పుస్తకావిష్కరణ చేసి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారన్నారు. ప్రతి ఒక్కరూ విద్యావంతులుగా అయిన నాడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఎస్సీ ఎస్టీలకు అనేక చట్టాలను తీసుకొచ్చి అన్ని రంగాల్లో రాణించేలా పాటుపడాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా చైతన్య పార్టీ రాష్ట్ర కార్యదర్శి పీ. క్రాంతి కుమార్, యువజన సంఘం నాయకులు కృష్ణ, బాబురావు, రాజు, దేవరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఈతకు వెళ్లి బాలుడు మృతి

విశాలాంధ్ర -గోనెగండ్ల: మండల కేంద్రంలో శుక్రవారం అరుణ కుమార్ (6) ఈతకు వెళ్లి బాలుడు మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. బంధువుల వివరాలు మేరకు ఎమ్మిగనూరు మండలం, మల్కాపురం గ్రామానికి చెందిన అరుణ కుమార్ (6) గోనెగండ్ల గ్రామంలో స్థానిక లక్ష్మి పేట కాలనీలో పెళ్లి వచ్చికి దగ్గర లో ప్రధాన ఎల్ ఎల్ సీ కాలువకు అరుణ కుమార్ వెళ్లాడు.అరుణకూమార్ కాలువ లోకి ఈతకు దిగాడు. ప్రమాద శాత్తు అరుణ కుమార్ నీటిలో మునిగిపోవడంతో అరుణ కుమార్, కుటుంబ సభ్యులు బయటికి తీసి గోనెగండ్ల ప్రభుత్వ ఆసుపత్రిని తీసుకోని వచ్చారు. వైద్యురాలు రవళి బాలున్ని పరిశీలించాగా అరుణ కుమార్ అప్పటికే చనిపోయాడు అని డాక్టర్ రవళి తెలిపారు. ఎల్లారెడ్డి కుటుంబ సభ్యులు శోకసంద్రగా మారింది.

సెయింట్ జోసఫ్స్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర – కర్నూలు సిటీ : నంద్యాల పట్టణంలోని శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో గురువారం జరిగిన కామర్స్ ఫెస్ట్ 2024 అన్ని పోటీల్లో విద్యార్థులు ప్రతిభను చాటి బహుమతులు కైవసం చేసుకున్నారని కర్నూలు సెయింట్ జోసఫ్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె శాంత తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఆమె కళాశాలలో విద్యార్థులను అభినందించారు. క్విజ్ పోటీల్లో ఇ.మహదేవ్ (ప్రథమ సంవత్సరం బికాం), షేక్ మహమ్మద్ ఖలీల్ అహ్మద్ (ప్రథమ సంవత్సరం బిబిఎ), ఎ.విష్ణువర్ధన్ రెడ్డి (ప్రథమ సంవత్సరం బిబిఎ) గ్రూపు ప్రథమ బహు మతిని, ఆర్. శ్రీవాణి (ద్వితీయ సంవత్సరం బికాం), హచ్ వికీల బాయి (ద్వితీయ సంవత్సరం బికాం), ఎ ఉమా దేవి (ద్వితీయ సంవత్సరం బికాం) గ్రూపు ద్వితీయ బహుమతిని దక్కించుకున్నారు. పోస్టర్ ప్రజంటేషన్లో సి.నాగార్జున (ప్రథమ సంవత్సరం బిబిఎ), మొదటి బహుమతిని దక్కించుకున్నారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్లో ఎస్ హాజీరున్నీసా (ప్రథమ సంవత్సరం బికాం), కె.సాయి కీర్తన (ప్రథమ సంవత్సరం బికాం) మొదటి బహుమతిని సాధించారు. ప్రాజెక్ట్ ఎక్స్ పో అంశంలో అక్షయ్ (ప్రథమ సంవత్సరం బికాం), కుషల్ (ప్రథమ సంవ త్సరం బికాం) తృతీయ బహుమతిని అందుకున్నారు. నృత్య ప్రదర్శనలో ఎన్ రోహిత (ప్రథమ సంవత్సరం బికాం), టి.అక్షయ (ప్రథమ సంవత్సరం బికాం) ద్వితీయ బహుమతిని సాధించారు. గానంలో బికె గీతాంజలి (ప్రథమ సంవత్సరం బిజెడ్సి) ప్రథమ బహుమతి సాధించింది. విద్యార్థుల విజయానికి కృషి చేసిన జి.రవి, కె నాగరాజు, జె.శివ కృష్ణ, సి.పృధ్వి లక్ష్మి తదితరులను ప్రిన్సిపాల్ అభినందించారు.

పాము కాటుతో బాలుడు మృతి

విశాలాంధ్ర -గోనెగండ్ల: మండల పరిధిలోని చిన్నమర్రివీడు గ్రామంలో శుక్రవారం అర్యన్ (6) బాలుడుకి పాము కాటు వేయడం తండ్రి లింగన్న గోనెగండ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యాధికారి డాక్టర్ రవళి అర్యన్ బాలుడు ని ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం కర్నూలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వైద్యాధికారి డాక్టర్ రవళి తెలిపారు.

ఘనంగా మూగి తాత 39వ ఉరుసు

విశాలాంధ్ర -దేవనకొండ : మండల కేంద్రంలోని దిగంబర దీవానే మూగి తాత 39వ ఉరుసు మహెూత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉరుసు సందర్భంగా దర్గా కమిటీ ఆధ్వ ర్యంలో ప్రత్యేక ఫాతెహాలు సమర్పిస్తారు ఉరుసును తిలకించేందుకు నగరవాసులే కాకుండా కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ఫాతేహాలు సమర్పిం చారు. దర్గా కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు నిర్వహించారు.

జిల్లా స్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : సాధారణ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుసరించి ప్రసార మాధ్యమాల్లో ప్రచురితమయ్యే, ప్రసారమయ్యే రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరని జిల్లా ఎన్నికల అధి కారి, జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు అనుసరించి జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన జిల్లా స్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కమిటీ ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి ఇవ్వడంతో పాటు, చెల్లింపు వార్తలను(పెయిడ్ న్యూస్) పర్యవేక్షిస్తుందని, మీడియా ఉల్లంఘనలు కూడా గుర్తించి తగిన చర్యలు తీసుకుంటుందన్నారు.రిజిస్టర్ కాబడిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలు గానీ వారి తరపున ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలను ప్రసారం చేసెందుకు అనుమతి కోసం నిర్ణీత నమూనాలో 3 రోజులు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రిజిస్టర్ కానటువంటి రాజకీయ పార్టీలు, ఇతర వ్యక్తులు వారి ప్రకటన ప్రసారం చేయుటకు 7 రోజులు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు అందిన రెండు రోజుల్లోగా జిల్లాస్థాయి ఎంసీఎంసీ కమిటీ అనుమతి మంజూరు చేస్తుందన్నారు.వార్తాపత్రికల్లో పోలింగ్ రోజు, పోలింగ్ కు ముందు రోజు తప్పనిసరిగా ఎంసీఎంసీ నుండి అనుమతి పొంది ప్రకటన ప్రచురించాల్సి ఉంటుందన్నారు.ఎలక్ట్రానిక్ మీడియా పరిధిలోకి అన్ని రకాల టెలివిజన్ ఛానళ్లు, కేబుల్ నెట్వర్క్ లు, డిజిటల్ డిస్ప్లే లు, మొబైల్ నెట్వర్క్ ల ద్వారా ఎస్ఎంఎస్, వాయిస్ మెసేజ్ లు వస్తాయని, అలాగే సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, ట్విట్టర్, యూట్యూబ్, ఇంస్టాగ్రామ్, వాట్సాప్, గూగుల్ వెబ్సైట్లు ఎలక్ట్రానిక్ మీడియా పరిధిలోకి వస్తాయని తెలిపారు. అలాగే సినిమా హాళ్లలోనూ, ప్రైవేట్ ఎఫ్ఎం రేడియోలలో, ఎలక్ట్రానిక్ పత్రికలలోను, ప్రసారమయ్యే, ప్రచురితమయ్యే రాజకీయ ప్రచార ప్రకటనలు కూడా తప్పనిసరిగా ముందస్తు ధృవీకరణ పొందాల్సి ఉంటుందన్నారు.అనుమతి పొందిన ఆర్డర్ నంబర్ను సంబంధిత ప్రకటనపై సూచించాల్సి ఉంటుందన్నారు.. ఈ విషయాన్ని అన్ని ప్రసార మాధ్యమాలు గమనించాలని సూచించారు. ఎంసీఎంసీ అనుమతి లేకుండా చేసే ప్రసారాలు, ప్రకటనలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలుగా పరిగణించి, భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

పదో తరగతి పరీక్షలో 903 మంది గైర్హాజరు

విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్ : జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయని జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ శనివారం ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మొత్తం 35210 మంది విద్యార్థి, విద్యార్థులు రెగ్యులర్, ప్రైవేటు దరఖాస్తు చేసుకోగా 34307 ఉంది విద్యార్థినిలు హాజరు అయ్యారని వారు తెలిపారు. 903 మంది విద్యార్థి విద్యార్థులు గైర్హాజరయ్యారన్నారు. ఈ పరీక్షలను పరిరక్షించడానికి జిల్లాలో డీఎల్ఓ 5 పరీక్ష కేంద్రాలను కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి వారు 3పరీక్ష కేంద్రాలను, ఫ్లయింగ్ స్క్వాడ్లు, 7 పరీక్ష కేంద్రాలను మరియు సిట్టింగ్ స్క్వాడ్లు 44 సెంటర్లను పరివేక్షించారని ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని ఆయన తెలిపారు.

ట్యాంకర్ ద్వారా ఉచిత మంచినీటి సరఫరా

విశాలాంధ్ర -దేవనకొండ రూరల్ : మండల కేంద్రమైన దేవనకొండలో జరిగే మూగితాత ఉర్సు ఉత్సవాల సందర్భంగాజిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వస్తున్న భక్తాదుల దాహం తీర్చడానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యములో మండల కాంగ్రెస్ యువ నాయకులు పరమేష్ చేపట్టిన ఉచిత మంచి నీటి ట్యాంకర్ సౌకర్యంను కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు మహేంద్ర నాయుడు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మంచి నీటి ట్యాంకర్ సౌకర్యం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు శ్రీనివాసులు, ఖాసీం, లక్ష్మన్న, బాష, కిరణ్, వంశీ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘన

▸ వలంటీర్‌గా విధుల నుండి తొలగింపు

విశాలాంధ్ర –ఆదోని : ఎన్నికల నిబంధనలు ఉల్లం ఘించినందు వలన వలంటీర్‌ను విధుల నుండి తొల గించామని ఆదోని ఎన్నికల అధికారి శివ్ నారాయణ్ శర్మ అన్నారు. శుక్రవారం ఆదోని పట్టణంలో 6వ వార్డు సచివాలయంలో పని చేస్తున్న రవికుమార్ తన క్లస్టర్ 11 సంబంధించిన వాట్సప్ గ్రూపులో తన ఫోన్ నెంబర్ ద్వారా శుక్రవారం ఉదయం 9:40 నిమిషాలకు అదే క్లస్టర్ సంబంధించిన వాట్సాప్ గ్రూపులో వైసిపి పార్టీకి అనుకూలంగా ఎన్డీఏ పార్టీకి వ్యతిరేకంగా సదరు వాలంటీర్ వీడియో పోస్ట్ చేసి ప్రభావితం చేస్తున్నాడని ఫిర్యాదు అందడంతో, వెంటనే విచారణ చేపట్టగా సదరు వాలంటీర్ పోస్ట్ చేయడం నిజమే అవడం నిర్ధారణ అవడంతో సదరు వాలంటీర్‌ను తక్షణమే విధుల నుండి తొలగించడమైనదని సబ్ కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు, ఆప్కోస్ ఉద్యోగులు, వాలంటీర్స్, వివిధ శాఖలలో మరియు ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి ఎన్నికల నిబంధనలను తప్పక పాటించాల న్నారు. ఎన్నికల విధులు ఉల్లంఘించిన వారిపై శాఖపరమైన చర్యలు తప్పవన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోండి : జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర- కల్లూరు: అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ మౌర్య పిలుపునిచ్చారు.శుక్రవారం కల్లూరు అర్బన్ పరిధిలో వీకర్ సెక్షన్ కాలనీ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన సందర్భంగా సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలెక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) కార్యక్రమంలో భాగంగా పాణ్యం నియోజకవర్గం లోని రూట్ నెం.10లో జాయింట్ కలెక్టర్ మౌర్య మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించాలని, ఓటు లేనివాళ్ళు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతీ పోలింగ్ బూత్‌ను పరిశీలించి అక్కడి వసతుల కల్పన గురించి అక్కడే మునిసిపల్ ఇంజనీర్లకు ఆదేశించారు. కల్లూరు తహశీల్దారు ముని వేలు, నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్సై, పోలీసు సిబ్బంది, సెక్టర్ ఆఫీసర్, బియల్ఓలు హాజర య్యారు. వీకర్ సెక్షన్ కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్థులు ర్యాలీ లో పాల్గొని స్లోగన్స్ ద్వారా ప్రజలకు ఓటు హక్కు గురించి తెలియజేశారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ జల దినోత్సవం

విశాలాంధ్ర -గోనెగండ్ల : ప్రపంచ జల దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నీటి పొదుపు వాడకంపై సైన్సు ఉపాధ్యాయుడు నేషనల్ గ్రీన్ కోర్ ట్రైనర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి ప్రకటించిన శాంతి కోసం నీరు అనే ఇతివృత్తాన్ని వివరిస్తూ రాబోయే కాలంలో యుద్ధం అంటూ జరిగితే నీటి కోసమే జరుగుతాయని, అటువంటి ప్రమాదం నుంచి బయట పడాలంటే మనమందరం నీటిని పొదుపుగా వాడుకొని ప్రతి ఒక్కరూ జల సంరక్షణకు పాటుపడదాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రతి నీటి బొట్టును కాపాడుకుందాం – జల సంరక్షణకు పాటుపడదామంటూ ప్రతిజ్ఞ చేయించారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శనివారం 23 మార్చి, 2024

ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

● ప్రశాంత ఎన్నికలే లక్ష్యం.. ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకే పోలీసుల కవాతు : ఎస్పీ కృష్ణకాంత్

విశాలాంధ్ర – కర్నూలు : ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి కర్నూలు జిల్లాలోని పలు ప్రాంతాలలో పోలీసులు కవాతు నిర్వహించారని కర్నూల్ ఎస్పీ జి.కృష్ణకాంత్ ఐపియస్ శుక్రవారం తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లా పోలీసులు ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు, ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడడానికి కేంద్ర సాయుధ బల గాల పోలీసులతో కవాతు నిర్వహించా రన్నారు. ఎన్ని కలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహక రించాలని జిల్లా ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఎన్నిక లలో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా జిల్లా పోలీసు యం త్రాంగం సహకారం ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లాలోని కర్నూలు, పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లలోని పలు ప్రాం తాలలో కేంద్ర సాయిధ బలగాలైన "సశస్త్ర సీమా బల్" సిబ్బందితో కలిసి పోలీసులు కవాతు నిర్వహించా రని, కర్నూలు సబ్ డివిజన్, కోడుమూరు పోలీసు స్టేషన్ పరిధిలోని గోరంట్ల, లద్దగిరి, అనుగొండ, అమడగుంట్ల గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించినట్లు వెల్లడించారు. ఎమ్మిగనూరు సబ్ డివిజన్, గోనెగండ్ల పోలీసుస్టేషన్ పరిధిలోని కర్నూర్, హెచ్. కైరవాడి గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో నిర్వహించగా ఎస్ఎస్‌బి అసిస్టెంట్ కమాండెంట్ రాకేష్ కుమార్, ఎమ్మిగనూరు డిఎస్పీ సీతారామయ్య, గోనెగండ్ల సిఐ రామకృష్ణయ్య, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారని, పత్తికొండ సబ్ డివిజన్, ఆస్పరి యుపిఎస్ పరిధిలోని బనవ నూరు, కారుమంచి, ములుగుందం, కైరుప్పల గ్రామా లలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించగా, పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఆస్పరి యుపిఎస్ సిఐ హనుమంతప్ప, ఎస్సైలు పాల్గొన్నారు.

25న అహెూబిలంలో రాష్ట్రస్థాయి వృషభరాజముల బల ప్రదర్శన

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహెూబిలంలో లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 25న సోమవారం రాష్ట్రస్థాయి వృషభరాజముల బల ప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్లు అహెూబిలం గ్రామ సర్పంచ్ నాసారి వీరమ్మ, కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ నాసారి వెంకటేశ్వర్లు, అహెూబిలం గ్రామ కమిటీ సభ్యులు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలకు రాష్ట్ర జల వనరుల శాఖ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి, రామతీర్థం పుట్టాలమ్మ క్షేత్రం చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి ల ఆశీస్సులతో గంగుల సుదర్శన్ రెడ్డి సారధ్యంలో ప్రారంభం కానున్న ఈ పోటీలను నంద్యాల మాజీ పార్లమెంటు సభ్యులు గంగుల ప్రతాపరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో 25న పాల పండ్ల సైజు వృషభరాజముల బల ప్రదర్శన పోటీలు, 26న క్యాటగిరి విభాగం వృషభ రాజముల బల ప్రదర్శన పోటీలు జరుగుతాయన్నారు. పాల పండ్ల సైజు వృషభరాజముల బల ప్రదర్శన పోటీలలో పాల్గొనేం దుకు ప్రవేశ రుసుము రూ.500లు అని, 24 వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోగా చెల్లించాలన్నారు. గెలుపొందిన వృషభరాజములకు మొదటి బహుమతి రూ.40 వేలు, రెండో బహుమతి 30 వేల రూపాయలు, మూడవ బహుమతి 20వేల రూపాయలు, నాలుగో బహుమతి పదివేల రూపాయలు, ఐదో బహుమతి 5000 రూపాయలు, ఆరో బహుమతి మూడువేల రూపాయలు నగదు అందజేయ బడుతుందన్నారు. అలాగే క్యాటగిరి విభాగం వృషభరాజ ముల బల ప్రదర్శనలో పాల్గొనేందుకు ప్రవేశ రుసుము 25 వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోగా 600 రూపాయలు చెల్లించాలన్నారు. ఇందులో గెలుపొందిన వృషభరాజములకు మొదటి బహుమతి 50వేల రూపాయలు, రెండవ బహుమతి 40వేల రూపాయలు, మూడో బహుమతి 30 వేల రూపాయలు, నాలుగవ బహుమతి 20వేల రూపాయలు, ఐదవ బహుమతి పదివేల రూపాయలు, ఆరవ బహుమతి 5000 రూపాయలు నగదు ఇస్తామన్నారు.

అగ్రహారంలో హెల్త్ సెంటర్ పరిశీలన

విశాలాంధ్ర-గోనెగండ్ల: మండల పరిధిలోని అగ్రహారం గ్రామంలో శు క్రవారం హెల్త్ సెంటర్‌ను సెంట్రల్ వైద్యులు డాక్టర్ గాయత్రి డాక్టర్ సాంతన్ సెన్ పరిశీలించారు.ఈ సందర్భంగా అయూష్ మాన్ మందిర్ సెంట్రల్ వైద్యులు డాక్టర్ గాయత్రి డాక్టర్ సాంతన్ సెన్ వచ్చి స్థానిక వైద్యారాలు డాక్టర్ రవళితో మాట్లాడుతూ గ్రామాల్లో హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ఉపయోగపడుతుంద, రోగులకు మందులు సరిపోతున్నాయ, లేదా అని అడిగి తెలుసుకున్నారు.ఈ హాస్పిటల్ ఏర్పాటు చేయడం వల్ల గ్రామంలో ప్రజలకు ఎంతమేరకు అవసరం పడింది అని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ రవళి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న హెల్త్ సెంటర్‌లో రక్త పరీక్ష, కొన్ని పరీక్ష కేంద్రాల పరికరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సెంట్రల్ వైద్యులు హాస్పిటల్ ఉన్న రికార్డులను తనిఖీ చేశారు. రికార్డులు చూసిన తర్వాత వైద్య అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. సర్పంచ్ రంగారెడ్డి, వైద్య బృందం, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

పొన్నాపురంలో పోలీస్ కవాతు...

విశాలాంధ్ర-నంద్యాల రూరల్: నంద్యాల మండలంలోని పొన్నాపురం గ్రామం లో శుక్రవారం బిఎస్ఎఫ్ పోలీసు బలగాలతో కవాతు యుపిఎస్ సీఐ దస్తగిరి బాబు, ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాలలోని పొన్నాపురం, పొన్నా పురం కాలనీలో పోలీసులు గ్రామం లోని ప్రధాన వీధుల వెంట కవాతు నిర్వ హించినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసు బలగాలతో పోలీసుల కవాతు నిర్వహించి ప్రజలకు ఎన్నికల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా చర్యలు చేపట్టారు. ఈ ప్రాంతంలో అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారు కోరారు. అనంతరం పోలీస్ సిబ్బంది గ్రామస్తులతో పలు విషయాలపై చర్చించారు.

విత్తన విక్రయదారులు నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : విత్తన విక్రయ దారులు నియమ నిబంధనలు పాటించి వ్యాపారం చేయాలని రాష్ట్ర కమిషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అధికారి వివిఎస్ సురేషన్ అన్నారు. పట్టణంలోని విత్తన దుకాణాలను శుక్రవారం తనిఖీ చేశారు. విష్ణు ప్రియ సీడ్స్ మరియు లక్ష్మీ సత్య క్రాప్ సీడ్స్ దుకాణాలలో రికార్డులు మరియు బిల్ బుక్కులు పరిశీలించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ వ్యవసాయ అధికారి కిషోర్ రెడ్డి అన్నారు.

సిద్ధాపురంలో వైసీపీకి భారీ షాక్..

- 100 కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-ఆత్మకూరు రూరల్ : ఆత్మకూరు మండలంలో అధికార వైసీపీకి, భారీ షాక్ తగిలింది. శుక్ర వారం సిద్ధాపురం సర్పంచ్ పీట్ల వెంకట రమణ, బుజ్జి, దరగయ్య, సంజీవరావు, రమేష్, ప్రభాకర్, దరగయ్య తదితరులతో పాటు 100 కుటుంబాలు వైసిపిని వీడి శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్యే బుడ్డా కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

నంద్యాల జామియా, ఖురేషీ మస్జిద్‌లో ఇఫ్తార్

పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే, ఎమెల్సీ

విశాలాంధ్ర -నంద్యాల : ముస్లింలు పవిత్రంగా ఆచరించే రంజాన్ మాసం సందర్భంగా నంద్యాల పట్టణంలోని జామియా, ఖురేషీ మస్జిద్, అలాగే ప్రధాన మస్జిద్‌లో ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమెల్సీ ఇస్సాక్ బాష పాల్గొన్నారు. కార్యక్రమలో భాగంగా వీరు ప్రత్యేక ప్రార్థనలు ఆచరించి ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి పాల్గొన్నారు. స్వయంగా వారికి ఆహార పదార్థాలను వడ్డించారు. ఈ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష చేపట్టడం వల్ల అందరికీ అల్లా దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆరిఫ్ నాయక్ తబరేజ్, సాధిక్, సమద్, కలాం భాష, వైకాపా మైనారిటీ నాయకులు జీఎం గౌస్, రసూల్ ఆజాద్, ఎంఎస్ ఎం ఇ డైరెక్టర్ కలాం బాషా, రామలింగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి

విశాలాంధ్ర-నంద్యాల : నంద్యాల టౌన్ నందమూరి నగర్, వైయస్ నగర్‌లో ఉన్న మస్జిద్ ఏ ఉస్మాన్ ఏ ఘని, మస్జిద్ ఏ ఆల్ కరీంలో శుక్రవారం ఇఫ్తార్ విందులో నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ ముస్లింల పవిత్రమైన మాసం ఈ రంజాన్ మాసమని, ఈ మాసంలో ముస్లింలు భక్తి శ్రద్ధలతో రోజా ఉంటారని వారికి ఆ అల్లా ఎప్పుడు వారికి తోడుంటారన్నారు. ఈ కార్యక్రమంలో టీడిపి నాయకులు తాటికొండ బుగ్గ రాముడు, శివనాగిరెడ్డి, మరాఠీ సూరి, ఇమామ్ హుసేని, ఉమాకాంత్, తాటికొండ మహేష్ బాబు, వడ్డే నాగేంద్ర, జనసేన నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర -చాగలమర్రి : రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర వ్యవసాయ కమీషనరేట్ వ్యవసాయ అధికారి వివిఎస్ సురేషన్ హెచ్చరించారు.శు క్రవారం చాగలమర్రి పట్టణంలోని శ్రీ లక్ష్మి వెంకట సాయి సీడ్స్, ఎస్.వి. ఏజెన్సీస్ విత్తన విక్రయ దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసారు. స్టాక్ రిజిష్టర్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ విత్తన డీలర్లందరు విత్తన విక్రయాలకు సంబంధించిన స్టాకు రిజిస్టర్లను అప్‌డేట్ చేసుకోవాలన్నారు.రైతులకు సరైన బిల్ అందించి వారి నుండి సంతకాలు తీసుకోవాలని ఆదేశించారు. అమ్మకాలలో అవకతవకలు చేసినచో చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు.ఆయన వెంట మండల వ్యవసాయాధికారి రంగనేతాజి ఉన్నారు.

అమృత్ సరోవర్, ఫార్మ్ ఫండ్స్ పనులపై దృష్టి సారించండి

: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీసీకి హాజరైన కలెక్టర్

విశాలాంధ్ర – కర్నూలు : షెల్ఫ్ ఆఫ్ వర్క్స్ లో బాగంగా అమృత్ సరోవర్, మినీ అమృత్ సరోవర్, ఫార్మ్ ఫండ్స్ పనుల పైన ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం ఉపాధి హామీ పనులు, త్రాగునీటి సరఫరా అమలు పై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ 100 రోజుల పని దినాలను కుటుంబాలకు కల్పించడంలో పురోగతి తీసుకొని రావాలని, షెల్ఫ్ ఆఫ్ వర్క్స్ కి సంబంధించి అమృత్ సరోవర్ , మినీ అమృత్ సరోవర్, ఫార్మ్ ఫండ్స్ నిర్మాణ పనులపైన ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున కూలీలు పనిచేసే ప్రదేశంలో త్రాగునీరు, ఓఆర్ఎస్ కిట్లు సిద్ధంగా పెట్టుకోవాలని అదే విధంగా వారితో ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే పనులు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తొలుత రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారికి జిల్లాలో అమలు చేస్తున్న ఉపాధి హామీ పనులు గురించి కలెక్టర్ వివరిస్తూ కూలీలకు పని దినాలు కల్పించడంలో 94 శాతం సాధించామని, 100 శాతం సాధించే విధంగా చర్యలు తీసుకుంటు న్నామన్నారు. గ్రామీణ నీటి సరఫరా కి సంబంధించి జిల్లాలో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. రానున్న రోజుల్లో కర్నూల్ నగరానికి నీటి సమస్య ఏర్పడకుండా ముందస్తు చర్యలను తీసుకుంటున్నామన్నారు. వీడియో కాన్ఫరెన్స్లో ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ సీజర్స్ మేనేజ్‌మెంట్ సిస్టం వినియోగాన్ని పటిష్ట పర్చండి

: ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు వారి ఆప్షన్ మేరకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం

: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా

విశాలాంధ్ర – కర్నూలు : జిల్లాల పరిధిలో ఉన్న ఎలక్ట్రానిక్ సీజర్స్ మేనేజ్మెంట్ సిస్టం వినియోగాన్ని పటిష్ట పర్చాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. లిశుక్రవారం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి మాట్లాడుతూ సీజర్స్ ఎన్ఫోర్సుమెంట్ ఏజన్సీలను అప్రమత్తం చేయడంతో పాటు జిల్లా పరిధుల్లోనే కాకుండా సరిహద్దు ప్రాంతాల్లో కూడా నిఘాను పటిష్టపర్చాలన్నారు. ప్రతి సరిహద్దు చెక్ పోస్టు వద్ద కనీసం ఒక కెమెరాతో స్టాటిక్ సర్వలెన్సు టీమ్ ను ఉంచాలన్నారు. భారత ఎన్నికల సంఘం జారీచేసిన తాజా మార్గదర్శ కాల ప్రకారం దాదాపు 33 నిత్యావసర సేవల శాఖల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. ముఖ్యంగా పోలీస్, విద్యుత్, రవాణా, పోస్టల్ తదితర శాఖలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే మీడియా ప్రతినిధులతో పాటు ఆయా శాఖల ఉద్యోగులకు వారి విజ్ఞప్తి మేరకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోనున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు నిర్వహించే ఎటువంటి కార్యక్రమా లకైనా ముందుగా అనుమతి తప్పనిసరిగా పొందాల్సి ఉందన్నారు. నేరుగా గానీ, ఎన్కోర్, పోర్టల్ ద్వారా గానీ అందే ధరఖాస్తులను వెంటనే పరిశీలించి సకాలంలో అనుమతులను మంజూరు చేయాలని ఆదేశించారు. ఓటర్ల జాబితా కు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న ఫార్ములను 26 లోపుగా పరిష్కరించాలన్నారు. వీసీలో కలెక్టర్ డా.జి.సృజన, డిఆర్‌ఓ మధుసూదన్ రావు పాల్గొన్నారు.

నంద్యాలలో ఏ1 దర్బార్ హలీమ్

- రూ.100లకే శ్రేష్ఠమైన మటన్ హలీమ్

విశాలాంధ్ర – నంద్యాల : పవిత్రమైన రంజాన్ మాసం వచ్చిందంటే అందరికీ నోరూరించే రుచిగల హలీమ్ గుర్తుకొస్తుంది. అద్భుతమైన రుచులతో గొప్ప గొప్ప పట్టణాలకు దీటుగా అత్యంత రుచికరమైన మటన్ హలీం ఇప్పుడు మన నంద్యాలలోని శ్రీనివాస్ సెంటర్ ఎన్టీఆర్ కాంప్లెక్స్ ఏ1 దర్బార్ హలీమ్ అందుబాటులో ఉంది. నంద్యాల పట్టణ ప్రజలకు అద్భుతమైన రుచులను అందించేందుకు శ్రేష్టమైన పరిశుభ్రమైన మటన్ తో శ్రేష్టమైన గుమగుమలాడించే మసాలా దినుసులతో ప్రత్యేకంగా తయారుచేసిన ఏ1 దర్బార్ హలీమ్ పట్టణ ప్రజలను విశేషంగా ఆకార్షిస్తుంది. నంద్యాల పట్టణంలోనే మటన్ హలీమ్ తయారీ విధానంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటూ ఏ1 దర్బార్ హలీమ్ యాజమాన్యం కుటుంబ సభ్యులతో స్వయంగా తయారు చేస్తూ అతి తక్కువ ధరలో 100 రూపాయలకే శ్రేష్టమైన మటన్ హలీమ్ రుచులను నంద్యాల ప్రజలకు అందించాలన్న సంకల్పంతో తయారు చేస్తూ ముస్లిం సోదరులకు కాకుండా నంద్యాల పట్టణ ప్రజలందరి కోసం మంచి రుచులు గల కేవలం మటన్ హలీమ్ అందిస్తున్నామని యజమాని ఫయాజ్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మీ ఆదభిమానాలతో అందరికీ ప్రేమతో రంజాన్ మాసం ఏ1 దర్బార్ హలీమ్ రుచులను ఆస్వాదించాలని ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. రంజాన్ మాసం అనంతరం ప్రతినెల మొదటి మంగళవారం ఏ వన్ దర్బార్ హలీమ్ సిద్ధం చేసి ప్రజలందరికీ అందిస్తామని యాజమాన్యం తెలిపారు. నంద్యాల ప్రజలు ప్రతి ఒక్కరు సందర్శించి ప్రత్యేక రుచులను ఆస్వాదించాలని అలాగే వివాహ శుభకార్యాలకు ప్రత్యేకంగా హలీమ్ సిద్ధం చేసి అందిస్తామని ఏ1 దర్బార్ హలీమ్ యాజమాన్యం తెలిపారు.

లోక్ అదాలత్‌లో కేసులకు సత్వర పరిష్కారం..

విశాలాంధ్ర-కర్నూలు ఎడ్యుకేషన్: రేమట గ్రామం, కర్నూలు జిల్లాకు చెందిన ఎం. గంగమ్మ (వాది) తన కొడుకు పేరుపై ఇండస్‌ఇండ్ బ్యాంకు (ప్రతివాది) నుండి వాహన రుణం తీసుకున్నారు. వాది వరుసుగా 7 ఈఎంఐలు చెల్లించారు. ప్రస్తుతం వాదికి కొన్ని ఆర్థిక సమస్యలు వుండడం వల్ల ఈఎంఐ చెల్లించలేదు. చెల్లించనందున, ఇండస్‌ఇండ్ బ్యాంకు వారు వాది స్కూటీని (వాహనాన్ని) తన కుమారుని దగ్గర నుంచి తీసుకున్నారు. వాది స్కూటీని తిరిగి ఇవ్వాలంటూ పలుమార్లు ఫోన్ కాల్స్ చేసినప్పటికీ ప్రతివాది స్పందించలేదు. ప్రతివాది నిర్లక్ష్య వైఖరి, సేవా లోపం కారణంగా, వాది శాశ్వత లోక్ అదాలత్‌ను ఆశ్రయించగా, అదాలత్ వారు బ్యాంకు వారికి నోటీసులు ఇచ్చి ఇరు పార్టీలకు ఆమోదయోగ్యమైన పరిష్కా రాన్ని సూచించారు. వాది కనీసం రెండు ఈఎంఐలు చెల్లిస్తే వాహనాన్ని విడుదల చేయడానికి ప్రతివాది అంగీకరించారు. వాది రెండు ఈఎంఐ ల మొత్తాన్ని చెల్లించి, మరో ఈఎంఐ మొత్తాన్ని ఈ నెలాఖరులోగా చెల్లించడానికి అంగీకరించారు. వాది నిరంతరం రెండు వాయిదాలు చెల్లించనియెడల, వాహనాన్ని మళ్లీ స్వాధీనం చేసుకునే స్వేచ్ఛ ప్రతివాదికి ఉంది. వాది దానిని అంగీకరించారు మరియు ఫిర్యాదును ముగించడానికి ఒప్పుకున్నారు. పై విధం గా శాశ్వత లోక్ అదాలత్ బెంచ్ సమక్షంలో అవార్డును అందజేయటం జరిగింది. శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షులు ఎం.వెంకట హరినాథ్ సభ్యులు టి.శివ శంకర్ రెడ్డి, డి.రాజు బాబు ఆధ్వర్యంలో వాది, ప్రతివాది సమక్షంలో రాజీ పరిష్కారం అయ్యింది. ఆ విధంగా కేసు సత్వరంగా, సామరస్యపూర్వకంగా పరిష్కరించబడినది.

పశువులకు వైద్య చికిత్సలు ...

విశాలాంధ్ర– హెూళగుంద : పశువుల ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన బోనులో అనారోగ్య పాలైన పశువులకు వైద్య చికిత్సను పశువైద్యాధికారులు చికిత్స అందిస్తారు. వర్షాకాలంలో పశువులు నానుతూ ఎండాకాలంలో ఎండుతూ వైద్య చికిత్స పొందుతున్నాయి. రైతు మల్లయ్య పాడేకు చికెన్ వ్యాధి వచ్చిందని అలాగే ఎద్దు శరీరం స్వల్ప భాగాన కాలిందంటూ పశువుల ఆసుపత్రికి వైద్య చికిత్స కోసం తీసుకువచ్చారు. పురాతన బోను కంభీలు తుప్పుపట్టి దెబ్బతినందున పశువైద్యాధికారి సోమశేఖర గౌడ్ సిబ్బంది శ్రమదానం, సొంత ఖర్చులు 25 వేల రూపాయలు చెల్లించి కొత్త బోనును ఏర్పాటు చేశారు. పశువులకు వైద్య చికిత్స అందించడానికి ఎలాంటి పైకప్పు లేకపోవడంతో పశు వులతో పాటు వైద్యాధికారులు సిబ్బంది ఎండలోనే చెమటోడ్చి పశువులకు వైద్య చికిత్స అందించారు .రిటైర్డ్ సిబ్బంది దావీదు పశువుకు వైద్య చికిత్స అందించారు .కొత్తగా వచ్చిన సిబ్బంది శిక్షణకు వచ్చారని వారికి శిక్షణ ఇస్తున్నామని పశు వైద్యాధికారి డాక్టర్ సోమశేఖర్ అన్నారు. బోనుపై కప్పు వేయడానికి తమ వద్ద ఎలాంటి నిధులు లేవని పంచాయతీ అధికారులు నిర్మించాలని ఆదోనిలో పంచాయతీ అధికారులే పైకప్పు నిర్మించారని అన్నారు.